




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జనవరి 13,2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## 6 నెలల్లో 3,750 కి.మీ రోడ్లు

## 22,500 మినీ గోకులాల నిర్మాణం: పవన్ కల్యాణ్

మంత్రుల సమీక్షలో రచ్చ...

## ఎమెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య తోపులాట

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో మంత్రుల సమీక్ష

హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు

ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా అడ్డుకున్న కౌశిక్ రెడ్డి

కౌశిక్ రెడ్డిని బయటికి తీసుకెళ్లిన పోలీసులు



# కోస్తా పల్లెల్లో సంక్రాంతి కోలాహలం



- కోడి పందేలకు బరులు సిద్ధం
- పేకాట, గుండాటలు కూడా
- పల్లెలు దాటి పట్టణాలకు పందేలు
- విజయవాడ నగరానికి చేరిన సంస్కృతి
- గెలిచిన వారికి భారీ కానుకలు కూడా
- బుల్లెట్లు, జీపుల వంటి వాహనాలు
- తెలంగాణ సహా పలు రాష్ట్రాల నుంచి
- నోట్ల కట్టలతో పందెంరాయుళ్లు సై

తెలుగు లోగిళ్లు సంక్రాంతి సొబగును సంతరించుకున్నాయి. సోమవారం భోగితో ప్రారంభమయ్యే మూడు రోజుల అతి పెద్ద పండుగ అందరినీ మురిపించనుంది. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు పెట్టపీట వేస్తూ పల్లెల్లో సంక్రాంతి సంబరాలు మిన్నంటనున్నాయి. ఇదే సమయంలో సంక్రాంతి సంబరాల్లో భాగమైన కోడి పందేలు కూడా భారీ ఎత్తున జరగనున్నాయి. వీటితోపాటు గుండాట, లోన బయట, పేకాటలు కూడా పందెంరాయుళ్లను ఖుషీ చేయనున్నాయి. మందు-విందు-చిందు వంటి ప్రత్యేక ఏర్పాట్లతో కోస్తా సహా పలు జిల్లాల్లో కోడి పందేల బరులు ఈ దఫా భారీ ఎత్తున ఏర్పాటు చేశారు.

2లో

# విద్యార్థి రాజకీయాలు చారిత్రక అవసరం

## సైద్ధాంతిక భావజాలం లేనందునే ఫిరాయింపులు
## యూనివర్సిటీలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నాం



- ఎవరు సలహాలిచ్చినా స్వీకరించేందుకు సిద్ధం
- విద్యాసాగర్‌రావు సహకారం రాష్ట్రానికి అవసరం
- కేంద్ర మంత్రులు సహకరించాలి: సీఎం రేవంత్
- హైడ్రా.. అభినందనీయం: విద్యాసాగర్‌రావు
- విద్యాసాగర్‌రావు స్వీయచరిత్ర 'ఉనిక' ఆవిష్కరణ

హైదరాబాద్: విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల రాజకీయాలు చారిత్రక అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో సైద్ధాంతిక భావజాలం ఉన్నవారు లేకపోవడం వల్లే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంతపరంగా రాణించిన వారుంటే.. ప్రజాప్రతినిధులుగా అధికారంలో ఉన్నా, లేకపోయినా.. నమ్మిన సిద్ధాంతం కోసం దశాబ్దాలపాటు జీవితాలను త్యాగం చేస్తారని తెలిపారు. ప్రజా సమస్యలపై విద్యార్థి సంఘాలు పోరాటాలు చేయడం వల్లనే చైతన్యం వస్తుందని, ఆయా సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పోరాటం కంటే.. ఓయూ, కేయూ విద్యార్థులు ముం దుండి ఉద్యమించడం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. అలాంటి విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.



# నేటి నుంచే మహా కుంభమేళా!

45 రోజుల పాటు నిర్వహణ.. కోట్లాదిగా రానున్న భక్తులు

విస్తృత ఏర్పాట్లు చేసిన యూపీ.. ఏఐ సాంకేతికతతో దిశా నిర్దేశం

## అగ్ర రాజ్యం.. అసాధ్యం కాదు మన యువత సామర్థ్యాలతో కచ్చితంగా ఎదుగుతాం: ప్రధాని






# మీర్‌పేటలో ఘనంగా వివేకానంద స్వామి జయంతి వేడుకలు





బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ (లలిత నగర్ క్రాస్ రోడ్) (వివేకానంద క్రాస్ రోడ్) స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథితులుగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గాదీప్ లాల్ చౌహన్ , ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు , టెంపుల్ డైరెక్టర్లు , కాంటెస్టెడ్ కార్పొరేటర్లు , మహిళా నాయకురాలు, మున్సిపల్ నాయకులు , వివిధ కాలనీల వాసులు పాల్గొన్నారు, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి విద్యార్థులచే మన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వివేకానంద 162 సం జయంతి సందర్భంగా గతంలో 2017 లో సరూర్ నగర్ మం ఎంపీపీ , జడ్పీటీసీ , జిల్లెలగూడ గ్రామ ఎం పీ టీ సీ లు కలిసి జిల్లేలగూడ క్రాస్ రోడ్డు వద్ద నెలకొల్పారు. స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేసి ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో తిరిగి ఇప్పుడు మాజీ ఎంపీటీసీ శ్రీమతి ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ సొంత ఖర్చులతో విగ్రహం కు రంగులు ఇతర పనుల పునరుద్ధరణ చేపట్టారు. స్టీల్ రైలింగ్ అండ్ స్టీల్ మెట్లు కార్పొరేటర్ సిద్ధాల లార్డ్స్ బీరప్ప సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టారు.





## స్వామి వివేకానందకు ఘనంగా నివాళులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 12 : భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద హిందూమత తాత్విక దృక్పథాన్ని అన్ని మతాలను సమానంగా చూసే హిందూ మత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి మానవుడు దేవుని ప్రతిరూపమని కాబట్టి మానవసేవే మాధవసేవ అని పేద ప్రజల కోసం అనేక విద్యా సంస్థలు అనాథ శరణాలయాలు వైద్యశాలలు నెలకొల్పిన వాడు యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద వీరి జయంతిని పురస్కరించుకొని సామాజిక సమరసత వేదిక జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ చిట్ల గంగాధర్, గౌరవ అధ్యక్షులు కనికరం లచ్చన్న, కార్యదర్శి సోమిరెడ్డి భూమిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇల్లందుల పురుషోత్తం పాల్గొన్నారు.



## లార్డ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

బాలాపూర్, వార్త మిర్రర్ : స్వామీ వివేకానంద 162వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని లార్డ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జిల్లెలగూడ లోని వివేకానంద చౌరస్తాలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ యువతకు ఆదర్శ ప్రాయమైన వ్యక్తిత్వం కలిగిన వివేకానందుడి జయంతిని జరుపుకోవడం స్ఫూర్తిదాయకం అన్నారు. వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వివేకానందుడి వ్యక్తిత్వం లోని ధైర్యాన్ని, తెగువను నేటి యువత అలవరచుకోవాలన్నారు. లార్డ్స్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆ ప్రాంతమంతా జనసందోహ కరతాల ధ్వనులతో మార్మోగి పోయింది. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాళ్ళు రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి,మరియన్, ఇంచార్జి రేఖసాగర్ పాల్గొన్నారు.

# నేటి నుంచే మహా కుంభమేళా!

## 45 రోజుల పాటు నిర్వహణ.. కోట్లాదిగా రానున్న భక్తులు

## విస్తృత ఏర్పాట్లు చేసిన యూపీ.. ఏఐ సాంకేతికతతో దిశా నిర్దేశం



ప్రయాగ్‌రాజ్, జనవరి 12: మహా కుంభమేళా సోమవారం నుంచి ప్రారంభంకానుంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తు న్న ఈ మహాకుంభ మేళా మొత్తం 45 రోజుల పాటు సాగనుంది. పుష్య పౌర్ణమి ని పురస్కరించుకుని సోమవారం తొలిపుణ్యస్నానంతో ఈ మహ క్రతువుకు యూపీ సర్కారు శ్రీకారం చుట్టనుంది. గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతంలో నిర్వహించే మహా కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి దాదాపు 35 కోట్ల మంది ప్రజలు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేసింది. మహాకుంభమేళా సోమవారం లాంఛనంగా ప్రారంభం కానుండగా.. దీనికి రెండు రోజుల ముందు అంటే శనివారమే 25 లక్షల మంది ప్రజలు పవిత్ర స్నానా లు ఆచరించారని అధికారులు తెలిపారు. ఇక, మహాకుంభమేళా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో తరచుగా పరిశీలించిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. దీనిని భారత దేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా అభివర్ణించారు. ఆధునికతకు, స్వచ్ఛతకు, భద్రతకు అతి పెద్ద ఉదాహరణగా నిలుస్తుందన్నారు. "ఇది కేవలం ఓ మతానికి సంబంధించిన కార్యక్రమం కాదు. సామాజిక, ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీక" అని సీఎం ఉద్ఘాటించారు. ఇక, ప్రభుత్వ భవనాలు సహా మహా కుంభమేళా జరిగే చోట భారీ ఎత్తున హిందూ ధర్మాన్ని కళ్లకు కట్టినట్టు చూపించే కుడ్య, తైలవర్ణ చిత్రాలను రూపొందించారు. పూర్ణకుంభ, శంఖు ఆకృతులు భక్తులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఎక్కడికక్కడ సమూహా నిర్వహణ విధానాలను అవలంభిస్తున్నారు. ఆదివారం(జనవరి 12) స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని(జాతీయ యువజన దినోత్సవం) ప్రయాగ్‌రాజ్‌లో 'యువ మహాకుంభ్'ను నిర్వహించారు.

# అగ్ర రాజ్యం.. అసాధ్యం కాదు

## మన యువత సామర్థ్యాలతో కచ్చితంగా ఎదుగుతాం: ప్రధాని



న్యూఢిల్లీ, జనవరి 12: భారతీయ యువత శక్తిసామర్థ్యాలతో కచ్చితంగా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవిస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. మనదేశం అగ్రరాజ్యంగా అభివృద్ధి చెందడం కష్టమని కొందరు అంటుంటారని.. కానీ అసాధ్యమైతే కాదని తేల్చి చెప్పారు. 'వికసిత్ భారత్' స్ఫూర్తితో ప్రతి అడుగు, విధానం, నిర్ణయం తీసుకుంటే.. భారత్‌ను ఎవరూ ఆపలేరని తెలిపారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని ఆదివారమిక్కడ నిర్వహించిన జాతీయ యువజనోత్సవంలో.. దేశం నలుమూలల నుంచీ వచ్చిన 'వికసిత్ భారత్ యువ నేతల చర్చ'ను ఆయన ప్రారంభించారు. ఏ దేశమైనా ముందుకు సాగడానికి భారీ లక్ష్యాలు పెట్టుకోవాలని, భారత్ ఇప్పుడదే చేస్తోందని ఈ సందర్భంగా అన్నారు. వివిధ రంగాల్లో నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువు కంటే ముందే చేరుకుంటున్నామని చెప్పారు.

"1930ల్లో దారుణ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడి అమెరికా అగ్రరాజ్యంగా మారింది. కనీస మౌలిక వసతులు కూడా లేని వెనుకబడిన దేశంగా ఉన్న సింగపూర్ ప్రఖ్యాత ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. భారీ లక్ష్యాలను నిర్దేశించుకుని చిత్తశుద్ధితో వాటిని నెరవేర్చు కునేందుకు కృషిచేయాలని ఈ రెండు ఉదాహరణలు నొక్కిచెబుతున్నాయి. బహిరంగ మల విసర్జన దేశంగా మారాం. కొవిడ్ వ్యాక్సిన్లు ఉత్పత్తి చేశాం. ప్రజలందరికీ అందించాం. వచ్చే దశాబ్దంలో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలని ఆశిస్తున్నాం. ఈ దిశగా పూర్తి అంకితభావంతో పనిచేస్తున్నాం. వచ్చే దశాబ్దంలో మన ఎకానమీ రూ.10 లక్షల కోట్లకు చేరుతుంది. 2047 వరకు ఈ పాతికేళ్లూ మన దేశానికి స్వర్ణయుగం (అమృతకాలం). మన యువత వికసిత్ భారత్ కల నెరవేరుస్తారని నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది' అని మోదీ తెలిపారు. యువతరంపై స్వామి వివేకానందకు చాలా నమ్మకం ఉండేదని.. అన్ని సమస్యలకూ వారే పరిష్కారాలు కనుక్కుంటారని చెప్పేవారని చెప్పారు. తనకు కూడా వారిపై నమ్మకం ఉందని అన్నారు. వివేకానందుడికి నివాళులర్పించారు. ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్స వాలకు ముఖ్య అతిథిగా ఇండొనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంతో హాజరుకానున్నారు. భారత్ నుంచి ఇండొనేషియా బ్రహ్మోస్ క్షిపణలు కొనుగోలు చేయనుందనే కథనాల నడుమ సుబియాంతో పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఒప్పందం విలువ 450 మిలియన్ డాలర్లుగా ఉండే అవకాశం ఉందని రక్షణశాఖ వర్గాల ద్వారా తెలిసింది. భారత పర్యటన ముగిసిన వెంటనే సుబియాంతో పాకిస్థాన్ వెళ్లాలనుకున్నారని, అయితే భారత్ అభ్యంతరం తెలపడంతో తన నిర్ణయాన్ని మార్చుకున్నారని సమాచారం. కాగా, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరుకానున్నారు.

## ఈ నెల 26 నుంచి

# మరో 4 పథకాలు

## 16 నుంచి గ్రామ సభలు: పొంగులేటి

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి 4 పథకాలను ప్రారంభించనుందని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులు ఈ నెల 16 నుంచి గ్రామాలకు వెళ్లి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందేలా చూ డాలన్నారు. ఆదివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై మంత్రి పొంగులేటి ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉగాది నుంచి రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం ఇవ్వటానికి సన్నద్ధం చేస్తున్నట్లు పొంగులేటి తెలిపారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు రెండు విడతలుగా రూ.12వేలు అందజేస్తామన్నారు.

**పొంగులేటికి తప్పిన ప్రమాదం**

వరంగల్‌లో సమీక్ష అనంతరం ఖమ్మం తిరిగి వెళ్తుండగా పొంగులేటి కారుకు ప్రమాదం వాటిల్లింది. రాత్రి 8.45గంటల సమయంలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం-చింతపల్లి గ్రామాల మధ్యలో ఆయన ప్రయాణిస్తున్న కారు రెండు టైర్లు పేలాయి. డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. అనంతరం మంత్రి తన అనుచరులు, పోలీస్ ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మంలోని తన నివాసానికి చేరుకున్నారు.

## మంత్రుల సమీక్షలో రచ్చ...

## ఎమెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య తోపులాట

**కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో మంత్రుల సమీక్ష**

**హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు**

**ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా అడ్డుకున్న కౌశిక్ రెడ్డి**

**కౌశిక్ రెడ్డిని బయటికి తీసుకెళ్లిన పోలీసులు**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మంత్రుల సమీక్ష రసాభాస అయింది. మంత్రుల సమక్షంలోనే ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకోబోయారు. కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఇతర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం చెప్పారు. సంజయ్ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లారు. ఇదే అంశాన్ని కౌశిక్ రెడ్డి నేటి మంత్రుల సమీక్షలో ప్రస్తావించారు. నువ్వు ఏ పార్టీ తరఫున గెలిచావు? ఆ తర్వాత ఏ పార్టీలోకి వెళ్లావు?... అసలు నీ పార్టీ ఏది? అంటూ కౌశిక్ రెడ్డి... సంజయ్ పై మండిపడ్డారు. దాంతో, ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం నెలకొంది. ఇరువురు నేతలు పరుష పదజాలంతో దూషించుకున్నారు. ఒకరినొకరు నెట్టుకునే వరకు వెళ్లింది. దాంతో అక్కడున్న నేతలు కౌశిక్ రెడ్డిని నిలువరించారు. ఈ దశలో పోలీసులు రంగప్రవేశం చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని సమీక్ష నుంచి బయటికి తీసుకెళ్లారు.

# ఫిబ్రవరి 2 న జరిగే మాదిగ విద్యార్థి యువ గర్జనను విజయవంతం చేయండి...మేధావులారా మాలలను ఒప్పించండి

### కరపత్రం ఆవిష్కరించిన విద్యార్థి నేతలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 12 : ఫిబ్రవరి 2 న మాదిగ విద్యార్థి,యువజన,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగ విద్యార్థి యువ గర్జన కరపత్రాన్ని సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ అజయ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, విద్యా కమిషన్ మెంబర్ డాక్టర్ చారకొండ వెంకటేష్, టి పి సి సి జనరల్ సెక్రెటరీ చరణ్ కౌశిక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వరంగల్ రవి, డా, నంద్రు నరసింహ మాదిగ కలిసి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియం లో మాదిగలకు మద్దతుగా వచ్చిన మేధావులకు ధన్యవాదాలు. మీరు 30 ఏళ్ల నుంచి మాదిగలకు మద్దతు తెలుపుతూనే ఉన్నారు దానికి కృతజ్ఞతలు. కానీ తెలంగాణ విడిపోయిన తర్వాత మాదిగలకు ఎంత రిజర్వేషన్ కావాలి, రాష్ట్రంలో మాదిగ జనాభా ఎంత ఆ జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావలసిన వాటా ఎంత? అంత వాటా రావాలనే క్లారిటీ మేధావులకు లేకపోవడం బాధాకరం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1994 లో పెట్టిన డిమాండ్ కు మీరు సపోర్టు మాట్లాడటం తెలంగాణ మాదిగ సమాజాన్ని తప్పుదోవ పట్టించడమే అవుతుంది. 2024వ సంవత్సరంలో జరిగిన కులగనను కూడా మీరు మర్చిపోయినట్లున్నది. ఇప్పుడు తెలంగాణలో కొత్తగా జరుగుతున్నటువంటి కులగణన ప్రకారం మాకు వర్గీకరణ జరగాలనీ ఒక్క మేధావి కూడా చెప్పకపోవడం బాధాకరం.



వర్గీకరణ వ్యతిరేకిస్తున్నటువంటి మాల సోదరులను ఒప్పించే ప్రయత్నాలు చేస్తారా చేయరా వాళ్ళని ఒప్పించాలి. మాదిగలకు మద్దతు చెప్పాల్సిన అవసరం లేదు మీరు తక్షణమే మాలలు ఒప్పించి మాల మాదిగ కులాల మధ్య మీటింగ్ పెట్టించి ఈ కులాలను తీసుకొని సీఎం గారిని కలిసి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రంలోమాదిగలకు 12 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా సీఎం గారిని ఒప్పిస్తారని భావిస్తున్నాను అని పేర్కొన్నారు. బొమ్మర సమ్మయ్య,నల్లగట్ల సుమంత్, వలిగొండ నరసింహ,మొలగరం బాబురావు,జోగు గణేష్, నక్క మహేష్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# లాలాపేట్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద వేడుకలు

### బిజెపి నూతన అధ్యక్షుడు బండారి ఉపేందర్ యాదవ్‌కు ఘన సన్మానం

సికింద్రాబాద్,వార్త మిర్రర్ జనవరి 12... స్వామి వివేకానంద జయంతి వేడుకలను బిజెపి నాయకులు లాలాపేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మేకల సారంగపాణి, డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, వెంకటేష్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్ తోపాటు పలువురు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వివేకానంద స్ఫూర్తిగా తీసుకొని సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తార్నాక డివిజన్ బిజెపి అధ్యక్షులుగా నియమితులైన బండారి ఉపేందర్ యాదవ్ ను నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొన్నే సంపత్, ప్రవీణ్ గౌడ్, గణేష్, అజయ్ ముదిరాజ్, మని స్వామి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# వజ్ర సంకల్ప యోధుడు స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

### చండూరు మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : చండూరు మున్సిపల్ కేంద్రంలో ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను హైందవ సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్రసంకల్పం కలిగిన వంద మంది యువకులు నాతో ఉంటే దేశ స్వరూపాన్నే మారుస్తానన్న స్వామీజీ మాటలు దేశ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. "బలమే జీవనం బలహీనతే మరణం" అని వివేకానందుడు చెప్పిన ధీరవాక్కులు పోరాటస్ఫూర్తిని రగిలిస్తాయన్నారు. లేవండి మేల్కొనండి గమ్యం చేరే వరకు విశ్రమించకండి అని గర్జించిన స్వామి వివేకానందుని జీవితం ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని భారతమాత సేవలో తరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నేపర్తి యాదగిరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, యువమోర్చా జిల్లా నాయకులు సోమ శంకర్, జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, బిజిలి యాదయ్య, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, సీనియర్ నాయకులు చెనగాని శేఖర్, పళ్లెగొని చంద్రమౌళి, కారింగు విజయ్, యువ మోర్చా మాజీ మండల అధ్యక్షులు ఆస్కాని శ్రీను, యువ మోర్చా నాయకులు



వేముల పవన్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, చిట్టిప్రోలు వెంకటేశం, చెరిపల్లి కృష్ణ, పున్న అరుణోదయ, పల్లపు స్వామి,మండల నాయకులు పులిజాల రవీందర్, బోయపల్లి వీరేశం తదితరులు పాల్గొన్నారు.





# యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి: దోనూరి వీరారెడ్డి

### వివేకానందుడి బోధనలు యువతకు స్ఫూర్తి మంత్రాలు-రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను వివేకానంద యువకేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి మాట్లాడుతూ 1000 సంవత్సరాల బానిస పాలనలో భారతీయులకు ఏమీ రాదు, ఏమి తెలియదు అనుకున్న ప్రపంచానికి భారతదేశ సంస్కృతి, ఔన్నత్యాన్ని, ప్రపంచానికి చాటి చెప్పిన భరతమాత ముద్దుబిడ్డ వివేకానందుడు అని అన్నారు, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ యువత లక్ష్యాలు ఎలా ఉండాలి అని తెలియజేసిన ధీరుడు, మానవసేవే మాధవ సేవ అని ఆచరించి, ఈ దేశంలో ఒక్క ప్రాణి కూడా పస్తుతో ఉన్నంతవరకు మరల,మరల జీవిస్తూనే ఉంటానని తెలిపిన త్యాగి స్వామి వివేకానందుడు అని అన్నారు. వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వివేకానందుడి ఆశయ సాధనకు వారి యొక్క స్ఫూర్తి ప్రతి ఒక్క యువకునికి మార్గదర్శకం కావాలని అన్నారు . వాయిలపెల్లి మాజీ సర్పంచ్, బచ్చనగోని దేవేందర్ యాదవ్, సర్వేల్ మాజీ సర్పంచ్, భాస్కర్ నరసింహా గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మందు గుల్ల బాలకృష్ణ ,మాజీ సర్పంచ్, కోన్ రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు,పాశంకృష్ణ యాదవ్,తెలంగాణ బిక్షం, పేర రమేష్ ,సిపిఐ గ్రామ కార్యదర్శి చిలువేరు అంజయ్య, వివేకనంద యువ కేంద్ర, సీనియర్ వివేకానంద యువ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు, సురపల్లి వెంకటేశం, గొల్లూరి యాదగిరి, సీనియర్ సభ్యులు సభ్యులు, రాసాల యాదయ్య సాగర్, వంగరి రఘు, బాకారం నాగరాజు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సూరపల్లి జవహర్, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు, ఉష్కాగుల గిరి గౌడ్, గూడూరి మంజునాథ్ రెడ్డి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు





### బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడికి నిరసనగా ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

#### ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చలాయిస్తున్నారు -మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా బీబీనగర్, భువనగిరి లో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతిపక్షాల పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని అన్నారు, ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చలాయిస్తున్నారని, కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీ గుండాలను పంపి కార్యాలయం పై దాడులు చేయించిందని ఆరోపించారు, ఇది అత్యంత హేమమైన చర్య ప్రజలతోపాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల పై పార్టీ కార్యాలయం దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగ్గిన బుద్ధి చెప్తారు అన్నారు, పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం ఈరోజు అరాచకాలకు చిరునామగా మారిందని ఆరోపించారు, ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా రోజుకో డైవర్షన్ పాలిటిక్స్ తో రేవంత్ సర్కార్ ప్రవర్తిస్తున్న తీరు నిజంగా సిగ్గుచేటు అని అన్నారు, పోలీసులు వారు తక్షణమే స్పందించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్‌ను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

#### బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి హేమమైన చర్య -డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా రోజుకో డైవర్షన్ పాలిటిక్స్ తో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవర్తిస్తున్న తీరు నిజంగా సిగ్గుచేటు అని అన్నారు, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు మీద కేసులు నమోదు చేయకుండా పోలీసులు వారికి సహకరించడం సరికాదన్నారు, కార్యాలయం పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే వచ్చే మా ప్రభుత్వంలో ఖచ్చితంగా తగిన గుణపాఠం చెప్తామని అన్నారు సి సి టీవీ ఫుటేజ్ వీడియోలు అన్ని భద్రపరిచి కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు, కాబట్టి పోలీసులు వారి ని తక్షణమే స్పందించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



### యువత అన్ని రంగాల్లో ముందుండాలి : ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం శంషాబాద్ మండల పరిధిలోని కె.బి.దొడ్డి గ్రామంలో సయ్యద్ బబ్బు, నూతనంగా నిర్మించిన ఆర్కే గార్డెన్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కే చంద్ర రెడ్డి,మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, నాయకులు మహేందర్ రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, మల్లికార్జున్, ప్రభాకర్ గౌడ్, చంద్రశేఖర్, శివ, నసీరుద్దీన్, పలువురు పాల్గొన్నారు.





# భువనగిరిలో ఉద్రిక్తత.. పోలీసుల భారీ బందోబస్తు

### భువనగిరి పట్టణంలో

### బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆందోళన

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు దాడి చేయడం తెలంగాణ రాజకీయాలను వేడెక్కిం చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు.. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేశారు. దీంతో భువనగిరి పట్టణం లో హై అలర్ట్ నెలకుంది, కాంగ్రెస్ దాడికి నిరసనగా భువనగిరి పట్టణంలో వినాయక చౌరస్తాలో ఈరోజు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు టిఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమ య్యారు. అయితే దాడి గురించి తెలుసుకున్న కారు పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తు న అక్కడికి చేరుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడిస్తా మని బీఆర్ఎస్ శ్రేణులు యత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వారంతా పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

# ఘనంగా నిర్వహించిన స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

### కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ చౌరస్తాలో

### సామాజికవేత్త, యువ నాయకుడు శివ నేత ఆధ్వర్యంలో..



రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : కొత్తపెట్ డివిజన్ మోహన్ నగర్ చౌరస్తాలో యువ నాయకుడు శివ నేత ఆధ్వర్యంలో చరిత్ర మరువని మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ రంగా రెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగా రెడ్డి , కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, సుప్రజ హస్పిటల్ జనరల్ మేనేజర్ షిగా అజయ్ కుమార్ గౌడ్ ( కార్పొరేట్స్ ) పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, భారత ఆధ్యాత్మిక విశిష్ఠతను విశ్వ వేదికపై చాటిచెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని తెలియజేశారు. స్వామి వివేకానంద తన జీవితమంతా ముళ్ళబాటలో ప్రయాణించి మన అందరికీ పూల బాట వేశారనిఅన్నారు. రాబోయే వెయ్యి సంవత్సరాలు భారతదేశానికి మరియు యువతి, యువకులకు దిశా నిర్దేశం చేసిన దిక్సూచి స్వామి వివేకానంద అని కొనియాదారు. స్వామి వివేకానంద ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, నందికొండ గీతారెడ్డి, జంగారెడ్డి, వజీర్ కుమార్ గౌడ్, ఆంబాల మల్లేష్, కొర్ల పల్లి స్వామి, సుందర్ నారాయణ, అశ్విన్ సింగ్ ఠాకూర్, కాట విజయ గౌడ్, సాయినాథ్ గౌడ్, ఉపేందర్ సింగ్, కొత్త తిరుమల్, తోట మహేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, రాకేష్ కుమార్, రాజెందర్,సంగ్రామ్, యాదయ్య, లావణ్య , స్వర్ణలత , సాయి, నరసింహ, మదు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 19న జనయేత్రీ ఫౌండేషన్ చతుర్ధ వార్షిక ఆత్మీయ సమ్మేళనం

మిర్యాలగూడ జనవరి 12:-( వార్త మిర్రర్) : జనం కోసమే జనయేత్రి జనంలోనే జనయేత్రి నినాదంతో జనయేత్రి ఫౌండేషన్ చతుర్ధ వార్షిక ఆత్మీయ సమ్మేళనం ఈనెల 19 న మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం ఎస్వి గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు.ఆదివారం మిర్యాలగూడ లోని క్రైరేలి పాఠశాల లో జరిగిన ఫౌండేషన్ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ప్రపంచ ప్రఖ్యాత బ్లడ్ డోనర్ డాక్టర్ సంపత్ కుమార్ , సినీ ప్రముఖులు సంపూర్ణేష్ బాబు, వన్స్ మోర్ వాసు కొందరు విశిష్ట అతిథులు, అతిధులు, ఉపాధ్యాయులు వైద్యులు జనయేత్రీ ఫౌండేషన్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని కుటుంబ సభ్యులు సామాజిక కార్యకర్తలు, పాల్గొంటారని తెలిపారు. ఫౌండేషన్ ప్రారంభంలో నల్గొండ జిల్లా నుంచి ప్రారంభమైన ఒక సంవత్సరంలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేష్ లో పలు జిల్లాల్లో జనయేత్రి ఫౌండేషన్ సేవలు కొనసాగుతూన్నాయన్నారు. ఇప్పటివరకు జనయేత్రి ఫౌండేషన్ నిర్వహించిన సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పెన్సిల్లు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్తీక మాస సమయంలో స్వామి మాలలు ధరించిన వారికి బిక్ష ఏర్పాటు చేయటం, చలికాలంలో రోడ్లపై నివసించే నిరాశ్రయులు, వృద్ధులకు దుప్పట్ల పంపిణి, గురునానక్ జయంతి సంద్భంగా నిరుపేద సిక్కు సోదరులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మతిస్థిమితం లేని యువతికి వైద్యం చేయించి నిత్యవసర సరుకులు, మూడు నెలలకు సరిపడా మెడిసిన్ అందజేశారు. మహనీయుల జయంతి వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ భావితరాలకు వారి విలువను తెలియజేస్తూ పేషెంట్ లకు మరియు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు, ప్రతీ నెల ఐఎంఎ వైద్యుల సహకారంతో



ఉచిత వైద్య శిబిరాలు, మందులు, ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు లింగారెడ్డి మాట్లాడుతూ కుల మతాలకతీతంగా, పార్టీలకతీతంగా విద్య, వైద్యమే ధ్యేయమన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ జిల్లాల ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, ఆర్ఎంపీ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. ఫౌండేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరో రోగులకు రక్తదానం చేసి జనయేత్రి సభ్యులు ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అభినందించారు, సమాజ సేవలో చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజా ల కృష్ణ, గాదే నరసింహ, కోట సైదులు, జిల్లా గౌరవ అధ్యక్షులు అహ్మద్, సభ్యులు ఎస్కే హుస్సేన్ పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీ హిందువు త్రికరణ శుద్ధిగా పని చేయాలి

### హిందూధర్మం మహోన్నతమైన జాతీయ జీవన విధానం

### జిల్లా ధర్మ జాగరణ ప్రముఖ్ వేముల రాంరెడ్డి

### జిల్లా గోసేవ ప్రముఖ్ భీరెల్లి సంతోష్



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 12 : సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా ప్రతీ హిందువు త్రికరణ శుద్ధిగా పని చేయాలని జిల్లా ధర్మ జాగరణ ప్రముఖ్ వేముల రాంరెడ్డి జీ, జిల్లా గోసేవ ప్రముఖ్ భీరెల్లి సంతోష్ జీ అన్నారు. రాయికల్, రామాజీపేట్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖల ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ఉత్సవం, వివేకానంద జయంతి, శాఖల వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రధాన వ్యక్తులు గా పాల్లొని మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.ఎస్.ఎస్. సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా, నిత్య శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. వేద, పురాణ, ఇతిహాసాలలో, సనాతన ధర్మ సంస్కృతి లో ఎక్కడా కూడా కుల ప్రస్తావన, వివక్ష లేదని వీటన్నింటిలో ఆచరణాత్మకమైన సామాజిక సమరసత ఇమిడి వుందని అన్నారు. హిందువుల అనైక్యత వలన వేల సంవత్సరాలు విదేశీయులు పరిపాలించారని, ప్రస్తుత వర్తమానంలో హిందులందరు కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా వుండి సనాతన ధర్మ పరిరక్షణకై పని చేయాలని, లేనిచో కుహానా లౌకిక వాదులు తమ స్వార్థం కోసం హిందువుల మనుగడ కే ప్రమాదం సంభవింపజేసే ప్రమాదం వుందని అన్నారు. ప్రపంచంలోనే లోకా సమస్తా సుఖినోభవంతు, సర్వే జనా సుఖినోభవంతు అని ఆచరించే ఏకైక ధర్మం సనాతన ధర్మమని అన్నారు. విదేశీయులు, విధర్మీయులు మన సంస్కృతిని కొంతవరకు విచ్ఛిన్నం చేశారని, ప్రస్థుతం కులాలు, మూఢాచారాల పేరుతో విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయని అన్నారు. దశాబ్దాల క్రితం ప్రపంచం ముందర భారతదేశం మోకరిల్లే పరిస్థితులు ఉండేటివని, ప్రస్తుతం భారతదేశం ముందర ప్రపంచ దేశాలు మోకరిల్లే పరిస్థితులు వచ్చాయని దీనంతటికి కారణం భారతదేశం అత్యంత శక్తివంతమైన దేశంగా తయారు కావడంతోనేనని అన్నారు. సంఘే శక్తి కలౌ యుగే అన్నట్లుగా సంఘటితంగా కలిసి ఉండకుంటే రాబోయే రోజుల్లో హిందువుల మనుగడకు, ఉనికికే ప్రమాదమని, మనమెంత సంపాదించినా, ఆస్తి అంతస్తులున్నా అవి మనల్ని కాపాడలేవని కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఉండగలిగే మన ఐక్యతే మనల్ని కాపాడుతుందని అన్నారు. సంక్రాంతి అంటే మార్పు అని దీని స్ఫూర్తితో మనలో మంచి మార్పురావాలని అన్నారు, వివేకానంద జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో ఆశయ సాధనలతో సంఘం సనాతన ధర్మంలో పేర్కొన్న వాటి ఆధారంగా భారతదేశం విశ్వాసులు స్థానం అధిరోహించడానికి పని చేస్తుందని వారు అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా స్వయం సేవకులతో రాయికల్ లో ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ జితేందర్ రెడ్డి, రామాజీపేట్ లో ఖండ సంపర్క్ ప్రముఖ్ పందిరి లక్ష్మీ నర్సయ్య లు శారీరక ప్రయోగాలు చేపించారు. ప్రార్థన అనంతరం సంక్రాంతి ప్రత్యేక మిఠాయి, బెల్లం, నువ్వుల ముద్దలను ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, కుర్మ మల్లారెడ్డి, తోపారపు రవీందర్, కుర్ర శ్రీనివాస్, చెంగలి మహేష్, గన్నవరం గంగాధర్, రాజేశం, సామల్ల సతీష్, వీరబత్తిని శంకర్, పటేల్ రాము, కంటె భూమేష్, ఇద్దం గంగారెడ్డి, సూర సాయి స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.



## రాయదుర్గం సగర సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పి,ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ

రాయదుర్గం వార్త మిర్రర్ ప్రతినిధి : రాయదుర్గం సగర సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన శేర్లింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అరికె పూడి గాంధీ తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, అనం తరం గాంధీ మాట్లాడుతూ సగరులకు అన్ని విధాల ప్రభుత్వ పథకాలు అందేలా చూ స్తానని సగరు లను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాయ దుర్గం సగర సంఘం అధ్యక్షులు ఏ బాలరాజ్ సగర ప్రధాన కార్యదర్శి వి రవీందర్ సగర కోశాధికారి జి యాదగిరి సగర ఉపాధ్యక్షులు డి రాము సగర గౌరవ సలహా దా రులు ఏ కురుమూర్తి సగర జి భగవంతు సగర జి కురుమూర్తి సగర కార్యవర్గ సభ్యులు ఎం మన్యం సగర ఎం రాజు సగర ఏ కురుమూర్తి సగర జి శ్రీనివాస్ సగర తెలంగాణ రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి అస్కానిగాయత్ర సగర బాలకృష్ణ సగర పాల్గొన్నారు



మునుగోడు మండల కేంద్రంలో చేనేత కార్మిక సంఘం ఆధ్యర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మరియు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. తెలంగాణలో చేనేతలను రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభయ హస్తం, నేతన్న భరోస, నేతన్న భీమ, పథకాలకు సంబందించిన "జీవో" ప్రభుత్యం విడుదల చేసినందుకు కృతజ్ఞత గా చేనేత కార్మికులు పాలాభిషేకం చేసారు ఈ కార్యక్రమంలో మండల కార్మిక సంఘ అద్యక్షుడు చెరుకు సైదులు, కార్యదర్శి సింగం శివయ్య పట్టణ అద్యక్షుడు చిలుకూరి మధు కార్యదర్శి కర్నాటి రాజు, జిల్లా ఉపాద్యక్షుడు మిర్యాల అశోక్, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు భీమనపల్లి సైదులు, సింగం గిరి, ఆరేల్ల సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి జితెందర రెడ్డి, చెన్నారెడ్డి,పలివెల మాజీ సర్పంచ్ చెరుకు జనార్ధన్, యూత్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బడుగు శ్రవణ్ కుమార్, పలివెల మాజీ ఎంపీటీసీ చెరుకు మల్లయ్య, చేనేత కార్మిక సంఘం కార్యదర్శి చెరుపల్లి రాము, కొరిటికల్ అదక్షుడు. చెరుపల్లి లక్ష్మయ్య,సామల మహేష్,మేకల శ్రీనివాస్ మరియు ఇతర చేనేత కార్మికులు పాల్గొన్నారు.



## సంస్థన్ లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

### నరుడే నారాయణుడని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకానంద-ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద నరుడే నారాయణుడని ,మానవసేవే మాధవసేవ అని చాటిచెప్పిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకానందాన్ని అన్నారు, యువశక్తి అను శక్తి కంటే బలమైందని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగ్యస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటిచెప్పిన మహానుభావుడని నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచం గుర్తించేలా ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్, సూరపల్లి వెంకటేష్, రాసాల యాదయ్య, సురపల్లి జవహర్, పాశం కృష్ణ యాదవ్, వివేకానంద యువకేంద్ర సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## బంజారా ఉద్యోగుల డైరీ, క్యాలండర్ ఆవిష్కరించిన ఎంఎల్ఏ బిఎల్ఆర్

మిర్యాలగూడ జనవరి 12:-(వార్తమిర్రర్) : బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించబడిన బంజారా అఫిషియల్ క్యాలండర్ డైరీ, క్యాలెండర్ వారి సంస్క్రతి ప్రతిబింబించేలా వుందని మిర్యాలగూడ ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో అత్యధికంగా వున్న బంజారాల గోత్రనామాలు, వంశవృక్షాలు వాటిలో చేర్చి ఆయా వర్గాలను చైతన్య పర్చడం అభినందనీయమన్నారు. బంజారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన ఉద్యోగులు తండాలు, అవాసాలలో ప్రజలను విద్య,వైద్యం పట్ల అవగాహన వుండేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు గిరిజనులకు లబ్దిపొందేలా ఉద్యోగుల తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎంపిడిఓ శంకర్ నాయక్, లాలునాయక్, కొట్యా నాయక్, అరుణ, బద్దు, రమేష్ నాయక్, ఎం.రమేష్, ఉద్యోగుల సంఘం నాయకులు సేవాలాల్, మాతృ నాయక్, రాగ్యనాయక్, బిక్కు, శంకర్ నాయక్, రవినాయక్, సీతారం నాయక్, భీమ్లనాయక్, జర్నలిస్టులు కె.హమీదొద్దీన్, ఎండీ.అస్లాం, ఎంపిటిసిల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే సంజకుమార్- పాడి కౌసిక్‌రెడ్డి మధ్య తోపులాట

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 12 : కరీంనగర్ కలెక్టరేట్ లో జిల్లా సమీక్ష సమావేశం రసాభాసగా మారింది. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ కుమార్ మధ్య తీవ్ర వాగ్ వివాదం జరిగింది. ఆ తర్వాత తోపులాటకు దారితీసింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ది ఏ పార్టీ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. మీది ఏ పార్టీనో చెప్పాలని పదే పదే ఆయనను నిలదీశారు. సంజయ్ కుమార్ టార్గెట్ గా పాడి కౌశిక్ రెడ్డి రెచ్చిపోయారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. తోపులాటకు దారితీసింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు పాడి కౌశిక్ రెడ్డిని అక్కడి నుంచి బయటకు తీసుకెళ్లిపోయారు.

**కౌశిక్ రెడ్డిని చట్టపరంగా శిక్షించాలి, దిష్టి బొమ్మ దహనం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ సభ్యుల సమీక్ష సమావేశం లో బి అర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పైన అనుచిత ప్రవర్తనకు నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రంలో తహసిల్ చౌరస్తా వద్ద పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు. బీద మధ్యతరగతి ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల అమలు లో ప్రజా ప్రతినిధుల అభిప్రాయ సేకరణ సమీక్ష సమావేశం లో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందకుండా ఉద్దేశ పూర్వకంగా రసాభాస చేసి సమావేశ మందిరంలో భంగం కలిగించి, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పై వ్యక్తిగతంగా ఆరోపణలు చేయటం పై ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌశిక్ రెడ్డిని చట్ట పరంగా శిక్షించాలని, దిష్టి బొమ్మ దహనం చేసి,నిరసన వ్యక్తం చేశారు.

# వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం

## చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 12 : యువతకు ఆదర్శం వివేకానందుని జీవితమని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం భవనంలో యువజన సంఘం అధ్యక్షులు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లో భారతదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని చెప్పారు. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగింది అన్నారు. చెడు మార్గాలకు దూరంగా మెలుగుతూ యువత రాబోయే తరానికి మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బడుగు శ్రీరాములు, గోలి శ్రీను, శివ భక్త మార్కండేయ దేవస్థానం కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహం, ధర్మకర్త గుర్రం పాండురంగ, దుర్గా ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు గోషిక బాలరాజు, బడుగు జయప్రకాష్, బాల నరసింహ, గోశిక రవీందర్ పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ కార్యాలయంపై ఎన్ఎస్ యుఐను కఠినంగా శిక్షించాలి

**బిఆర్ఎస్వి నాయకులు ఊదరి రాకేశ్ మాదిగ**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 12 : యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పై దాడినీ తీవ్రంగా ఖండిస్తూ చౌటుప్పల్ లో బిఆర్ఎస్వి నాయకులు ఊదరి రాకేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్ యుఐ నాయకును వెంటనే అరెస్టు చేయాలి. పదేళ్లు అధికారంలో ఉన్న మేము ఈ ఏ పార్టీ కార్యాలయంపై దాడి చేయలేదు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని అన్నారు. త్వరలోనే ఈ దాడిపై ఒక్క కార్యచరణ తీసుకొని ముందుకు పోతాము. దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుంది..

## వివేకానంద మొబైల్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో వివేకానంద 162వ జయంతి వేడుకలు



దేవరకొండ జనవరి 12 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణం లో ఆదివారం నాడు వివేకానంద మొబైల్స్ అసోసి యేషన్స్ అధ్యక్షులు నీలా సుమన్ ఆధ్వర్యంలో స్వామి వివే కానంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మొబైల్స్ అసోసియేషన్స్ గౌరవ అధ్యక్షులు మునిని సత్యం మాట్లాడుతూ భారత జాతిని మేల్కొల్పిన వైతాళికులు హైందవ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచాగ్రాన నిలిపిన ధార్మికులు కాయం నిండా దేశభక్తిని నింపుకొని, కర్మాచరణమే ధ్యేయంగా నడిచిన చైతన్య శీలి దేశమే దేహంగా జీవించిన మహర్షి తన వాగ్ధాటితో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్న దేవర్షి స్వామి వివేకానంద జయంతి ఆమహనీయుడికి నమస్సుమాంజలులు అని అన్నారు.వారితో పాటు కోశాధికారి గోసుల వెంకట్ ప్రధాన కార్యదర్శి గుర్రం రామకృష్ణ గౌరవ అధ్యక్షులు విడియాల రవి కుమార్ సముద్రాల శ్రీనివాసులు గౌరవ సలహాదారులు భాస్కర్ మూసిని అంజిబాబు ఉపాధ్యక్షులు వినోద్ నేనావత్ కిషన్ నోముల మహేష్ ప్రవీణ్ సురేష్ ప్రశాంత్ గోపి శ్రీధర్ రవి గణేష్ నవీన్ పాండు ఇతరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



కల్వకుర్తి జనవరి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం లోని పంజుగుల గ్రామానికి చెందిన జక్కుల లింగమ్మ భర్త మాల కాశన్న అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. మృతురాలు లింగమ్మ గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మరియు పంజుగుల గ్రామ దారమోని గణేష్ సహకారంతో లింగమ్మ గారి కుటుంబానికి 50kgల బియ్యం మరియు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు,తెలంగాణ జాగృతి నాయకుడు దారమోని గణేష్, మాజీ ఉప్ప సర్పంచ్ శ్రీను,మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్ ,జక్కుల కొండమ్మ, జక్కుల చిట్టెమ్మ, ముచ్చింతల సాయిలు, ముచ్చింతల వెంకటయ్య, గోరేటి రామస్వామి,జక్కుల ఉషేన్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలుచేయాలి

**ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డుల అర్హులందరికీ ఇవ్వాలి**

**లబ్ధిదారులను గ్రామసభల్లోని ఎంపిక చేయాలి**

**రాజకీయ జోక్యంతో అర్హులకు ఇవ్వకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ**



నిడమానూరు జనవరి 12 వార్త మిర్రర్ : ఎన్నికల ముందర కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నిటిని వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నిడమనూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీనుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర ఆరు గ్యారెంటీలు వాగ్దానం చేసి వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది. కానీ సంవత్సరం గడిచిన ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ,200 యూనిట్ల లోపు కరెంటు ఫ్రీ ,500 గ్యాస్ సిలిండర్ ఇంకా పూర్తి స్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా వ్యవసాయ కార్మికులకు 12వేలు నిరుద్యోగ భృతి ఇలాంటి హామీలు ఇంకా కార్యాచరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయమంటే డబ్బుల్లో లేవని సాకులు చెబుతున్నారని హామీలు ఇచ్చేటప్పుడు కాంగ్రెస్ నాయకులకు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. జనవరి 26 నుండి రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అర్హులైన రైతులు అందరికీ ఇవ్వాలని కోరారు. కౌలు రైతుల సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు అర్హులందరికీ ఇవ్వాలని లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల్లోనే చేయాలని డిమాండ్ చేశారు.ఈ పథకాల అమలులో రాజకీయ జోక్యంతో అర్హులకు కాకుండా అనర్హులకు ఈ పథకాల అమలు చేస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ కార్మిక పోరాటాలను, ప్రజా ఉద్యమాలను అర్థం చేసుకొని వాళ్ల సమస్యలు పరిష్కరించాలని అలా కాకుండా నిర్బంధాలతో ఉద్యమాలను ఆపాలని చూస్తే ప్రజలనుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. వారితో పాటు సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, మండల నాయకులు కోమండ్ల గురువయ్య, బాలనారాయణ,ముత్యాల కేశవులు తదితరులు పాల్గొన్నారు.




## రాయికల్‌లో ఘనంగా వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 12 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాయికల్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి ఘనంగా నిర్వహించారు. వివేకానందుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుడు యువతను ఉత్తేజపరచడానికి ఇష్టపడేవాడు. ఎందుకంటే యువకులకు వారి బలం మీద వారికి అత్యధిక విశ్వాసం ఉంటుంది. ఆ బలంతో వారు ఉత్తేజితులై కార్యాలను నిర్వర్తించగలుగుతారు. “విధిరాత అనేవాడు బలహీనుడు. నా కర్మకు నేనే కర్తను అనేవాడు బలవంతుడు. వృద్ధులు విధిరాత అంటారు. యువకులు బలాన్ని నమ్ముతారు” అని వివేకానందుడి బోధనల్లో ఉంటుంది. ‘వార్ధక్యం వల్ల బలహీనమైన వాడు తన బలహీనతకు పెట్టుకున్న పేరే విధిరాత’ అంటూ వాళ్లలోని బలహీనతను పారద్రోలడానికి వివేకానందుడు కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బన్న హరీష్, టౌన్ సెక్రెటరీ గుగ్గిళ్ళ మనోజ్, జూనియర్ కాలేజ్ కార్యకర్తలు విశాల్, వంశీ, సుభాష్, సంతోష్, నవీన్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకాల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు భోగి, మకర సంక్రాంతి సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు భోగభాగ్యాలతో సిరిసంపదలతో ప్రజలందరూ ఆనందంగా సుఖంగా ఉండాలని, ఆయన ఆకాంక్షించారు సంక్రాంతి జిల్లా ప్రజలు నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సవాలతో సంక్రాంతి పండుగలు జరుపుకోవాలని, జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు



## అజాతశత్రువు ....అందరివాడు మన్నె సుబ్రహ్మణ్యం... పలువురు మిత్ర బృందం తార్నాకలో దివంగత మన్నె సుబ్రహ్మణ్యం సమస్మరణ సభ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 12...: దివంగత మన్నే సుబ్రహ్మణ్యం అజాతశత్రువు అందరివాడని పలువురు కొనియాడారు. ఆయన సేవలను కొనసాగిస్తామని సుబ్రహ్మణ్యం స్నేహితులు, మిత్ర బృందం పేర్కొన్నారు. తార్నాక మర్రి కృష్ణ హాల్లో ఆదివారం సాయంత్రం మన్నే నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన సుబ్రహ్మణ్యం సంస్మరణ సభ కార్యక్రమానికి తార్నాక కమ్మ సంఘం నాయకులు, ఆయన మిత్ర బృందం హాజరై సుబ్రహ్మణ్యం చిత్రపటం వద్ద మన్నే మిత్రబృందం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి సుబ్రహ్మణ్యం ఎంతగానో కృషి చేశారని అన్నారు. మరోవైపు సంక్షేమం కార్యక్రమాల్లో భాగంగా పారిశ్రామికవేత్తగా, సామాజిక వేత్తగా ఆయన చేసిన సేవా కార్యక్రమాలను స్మరించుకున్నారు. ఆయన సేవా గుణాన్ని రానున్న రోజుల్లో కొనసాగిస్తామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులతో పాటు మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మన్నె నాగమల్లేశ్వరి, టీజీకే మూర్తి, పద్మారావు, సజ్జ రామ తులసి, ఇందిర, చిటీ వీరయ్య, నీరజ, సుధా, నరేంద్ర, బుచ్చిబాబు, ప్రసాద్ తోపాటు పలువురు పాల్గొన్నారు.



## ఎస్ ఎన్ పి ఎల్ సీజన్- 2 వాలీబాల్ టోర్నమెంట్‌లో పూర్వ క్రీడాకారునికి ఘన సన్మానం సీనియర్ క్రీడాకారుడు రుద్ర భాస్కర్‌కు మెమెంటో అందజేసిన టోర్నమెంట్ నిర్వాహకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ -2 వాలీబాల్ టోర్నమెంట్లో సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు రుద్ర భాస్కర్ ను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు టోర్నమెంట్ నిర్వాహకులు, 35 సంవత్సరాల క్రితం నాడు ఎంతో గొప్ప వాలీబాల్ క్రీడాకారునిగా నాటి ఆటల తీరు నాటి క్రీడల నిర్వహణ ఎలా ఉండేది అని రుద్ర భాస్కర్ ని అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో రాసాల వెంకటేష్ సాగర్, రిపోర్టర్ పాషా, చిలువేరు మురళి, చిలువేరు శివ, ఉప్పల ఆంజనేయులు, పందుల కార్తీక్, బకారం నాగార్జున తదితర క్రీడాకారులు పాల్గొన్నారు

# సంక్రాంతి ముగ్గుల పోటీలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 12 : అఖిలభారత మహిళా సంఘం భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు. తరంతరం మాట్లాడుతూ మహిళలు దేశంలో అన్ని రంగాలలో ముందున్నారని ప్రజా సమస్యల మీద కూడా ముందుండి పోరాడి సాధించిన చరిత్ర మహిళలకు ఉందని యువత దేశం కోసం ముందుండి పనిచేయాలని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ నాయకులు బత్తుల దాసు,ఆకుల ధర్మయ్య, తూర్పునూరి మల్లేశం, ఎండి ఖయ్యూం, మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ, దొడ్ల అందాలు, చింతకింది శారద, ఎండి కాసిం, కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది...

# ఘనంగా జన్మదిన వేడుకలు









సంస్థాన్ నారాయణపూర్ జనవరి 12:( వార్త మిర్రర్) : నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దూసరి వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,ఉప్పల లింగస్వామి,గునిగంటి రాజు,చిలువేరు అంజయ్య,ఇషా ఖాన్,దూసరి నారాయణ,బొమ్మ గోని రఘు,దూసరి శ్రీశైలం, సికిలమెట్ల ప్రసాద్,క్రీడాకారులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండగకి ఊరు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

### తమ కాలనీలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి

### వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్



ఎల్బీనగర్, జనవరి 12: వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న ప్రజలు సంక్రాంతి పండుగకు ఊరుకు వెళ్లేవారు ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్ సూచించారు.తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలకు సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కరించుకొని తమ సొంత గ్రామాలకు పయనం అవుతున్న వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. ప్రతి సంక్రాంతి సందర్భంగా తమ సొంత గ్రామాలకు ఇంటికి తాళాలు వేసి కుటుంబ సమేతంగా తరలి వెళ్తున్న సంఘటనను తమవైపు మలుచుకుంటూ దొంగలు తమ ఇళ్లల్లోకి చొరబడే అవకాశాలు ఉన్నాయని ఇన్స్పెక్టర్ చెప్పారు. తమ సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు ఇంటికి తాళాలు వేయడంతో పాటు బీరువాలలో బంగారము నగలు విలువైన వస్తువుల తో పాటు డబ్బులను తమ వెంట తీసుకెళ్లాలని, లేనిపక్షంలో బ్యాంకులలో భద్రపరుచు కోవాలని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు. ముందస్తుగా తమ ఇంటికి సంబంధించిన సంబంధిత తమ పోలీస్ స్టేషన్లలో పూర్తి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. తమకు ముందస్తుగా సమాచారం తెలియజేసిన అట్టి ఇళ్ల వద్ద నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు తమ కాలనీలతో పాటు వీధులలో సంచరించినట్లు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు.



### రైస్ మిల్లర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు చేయూత.. డ్రెస్ మెటీరియల్ అందజేత

మిర్యాలగూడ , జనవరి 12:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిల్లాపురం గ్రామ రామాలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాతునూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ ను అందజేసి చేయూతనందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని, చిల్లాపురంకు చెందిన వివిధ క్రీడల క్రీడాకారులకు అండగా ఉంటానన్నారు. యువత క్రీడల్లో అన్ని రంగాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలలో రాణించాలని కోరారు. కాంగ్రెస్ మాజీ సర్పంచులు మలి ్లకంటి అనూష, రేణుబాబు, కంచనపల్లి రమణ, శ్రీనివాస్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జాజుల నాగయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లికంటి అంజయ్య, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, రాయవరపు రాంబాబు, మోత్కూరి సైదాచారి, అనుముల సతీష్, గ్రామస్తులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మోదాల చిన్నవెంకన్న, మాలోతురవి, మల్లికంటి సైదయ్య పాల్గొన్నారు.



### క్రీడలతో మానసికోల్లాసం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ జనవరి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం రాంరెడ్డి పల్లి గ్రామాల్లో సంక్రాతి పండగ సందర్బంగా క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొని, క్రీడాకారులను ప్రోత్సాహం చేసే విషయంలో తాను ఎప్పుడు ముందు ఉంటానని తెలియజేస్తూ యువతరానికి క్రీడా అనేది తప్పకుండా అలవర్చుకోవాలి వాటి వల్ల మనోధైర్యం యువతకు ఏర్పడుతుంది.అని యువకులను ఉత్తేజ పరుస్తూ మాట్లాడరు.అదే విధంగా రాంరెడ్డిపల్లి క్రీడాకారులకి అక్కడ అవసరాలకు రూ "10.000 వేల రూపాయలను అందజేశారు. మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, ఓర్సు ఆంజ నేయులు,కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి,తాజా మాజీ ఎంపిటిసి గోపాల్, సుజీవన్ రెడ్డి బ్రహ్మచారి శివశంకర్ జంగయ్య మనీష్ నారాయణ అశోక్ రెడ్డి వెంకటేష్ తదితరులు గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు యువతకు ఎంతో దోహదపడతాయి

### చౌటుప్పల్ సిఐ మన్మథకుమార్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 12 ని గ్రామీణ యువత మానసిక ఉల్లాసానికి క్రీడోత్సవాలలో పాల్గొనాలని చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలలో క్రికెట్ పోటీలను చౌటుప్పల్ సిఐ మన్మథకుమార్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి,యువత డ్రగ్స్ గంజాయి, చెడు అలవాట్లకు బారిన పడకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గత 34 సంవత్సరాలుగా క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత క్రీడలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి రాణించాలని అన్నారు క్రికెట్ పోటీలలో పాల్గొనే టీం సభ్యులందరినీ అభినందించడం జరిగింది. క్రికెట్ పోటీలను ప్రారంభించిన వారిలో సీఐ లక్ష్మయ్య,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, పార్టీ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బోదాస్ వెంకటేశం,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోధస్ నరేష్, దొడ్డి లింగస్వామి, మాజీ వార్డ్ మెంబర్ మాడగొని మారయ్య, బండమీది యాదగిరి,డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పాలమాకుల రాకేష్, వనం విజయ్ కుమార్ నాయకులు రుద్రగోని మధు, బోడిగే సైదులు, మాడగోని బాపూజీ, పెడకంటి రాజేష్, గంగదేవి లింగస్వామి, తూపాకుల సాయి, వినయ్, పల్లె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



### స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగురుతుంది

### ::: మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు..తల్లోజు ఆచారి

కల్వకుర్తి జనవరి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణ బిజెపి కార్యాలయంలో ఎన్నికైనటువంటి జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ లను మాజీ జాతీయ బిసి కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు.రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా పడే అవకాశం లేదు కాబట్టి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రతి వార్డులో ప్రతి ఊరిలో బిజెపి జెండా ఎగురుతుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్,ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవిగౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి,గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి,గుర్రాల రాంభూపాల్ రెడ్డి,బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి,కిరణ్ రెడ్డి, శివకుమార్,మండల పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.



### జీవితం గొప్ప వరం

### వాహన దారులు హెల్మెట్ ధరించాలి-ఎస్సై మాధవరెడ్డి

కల్వకుర్తి జనవరి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-జీవితం అనేది గొప్ప వరం దేవుడిచ్చిన పెద్ద అదృష్టం మళ్ళీ మళ్ళీ రాని అవకాశం ప్రాణాలు చాలా విలువైనవి కాబట్టి రోడ్డు ప్రయాణంలో హెల్మెట్ ధరించాలని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి పోలీసులకు పాత్రికేయులకు వాహనదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి ఎస్సై మాధవరెడ్డి పాల్గొన్నారు. అందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రాణాలు కాపాడుకోవాలని కుటుంబ సభ్యులకు విషాదం మిగిల్చవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పోలీసులు స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.



### సంక్రాంతి సందర్భంగా పలు క్రికెట్ టోర్నమెంట్లను ప్రారంభించిన దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ జనవరి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- సంక్రాంతి సందర్భంగా కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్లను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా గడ్డమీద తండా గ్రామపంచాయతీలో చినావత్ లక్ష్మణ్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ముద్వేని గ్రామపంచాయతీ పరిధిలోని కోరుసకొండ తండాలో సభావట్ చందులాల్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. తదుపరి గోవిందపల్లి తండాలో గోవిందపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ రాములు నాయక్ చ త్రు నాయక్ పాండు మాజీ ఉపసర్పంచ్ రమణ శారద పాండు నాయకులు రమేష్ రాందాస్ రాజా సోమల శివరాం బన్సీ సైలాల్ మన్య మహేష్ లక్ష్మణ్ రవి మల్లేష్ బాల గోపాల్, రాజేందర్ కుమార్ రాజు నాయక్ పాండు నాయక్ దేవు నాయక్ వీర నాయక్ సూర్య రమేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



### వాలీబాల్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య

నేరడుగొమ్ము జనవరి 12 వార్త మిర్రర్ : నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో వాలీబాల్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ యువ దినోత్సవం సందర్భంగా ఈ యొక్క టోర్నమెంట్ ఏర్పాటు చేయడం సంతోష దాయకమని వివేకానందుని స్పూర్తితో ముందుకు పోవాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు.ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు క్రీడా స్పూర్తితో ఆడాలని అన్నారు. మొదటి బహుమతి 5016/- రెండవ బహుమతి 2516/-మూడవ బహుమతి 1516/-మొదటి బహుమతి దాత కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య అని ఆర్గనైజర్స్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం ఆంజనేయులు యాదవ్, న్యూస్ టు డే యూ ట్యూబ్ ఛానెల్ హరీష్,సూర్య రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ మురళీ కృష్ణ,మాజీ సర్పంచ్ పంబల అంజయ్య, పంబల పర్వతాలు,ఎల్లయ్య, వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ చంద్రశేఖర్ గౌడ్, సిద్దు,వీరేందర్,వాసుదేవ్, భాను,విజేయుడు,నాగరాజు,అనిల్ పాల్గొన్నారు.